త్వమస్మిన్ కార్య నిర్యోగే ప్రమాణం హరిసత్తమ ।
హనుమాన్ యత్నమాస్థాయ దుఃఖక్షయకరో భవ ॥

రామేష్టం కరుణాపూర్ణం హనుమన్తం భయాపహమ్ ।
శత్రునాశకరం భీమం సర్వాభీష్టప్రదాయకమ్ ॥

మర్కటేశ మహోత్సాహ సర్వ శోకనివారక ।
శత్రూన్ సంహార మాంరక్ష శ్రియం దాపయమే ప్రభో ॥

# “భక్తి వారసత్వాన్ని భావితరాలకందించే ప్రక్రియలో భాగస్వాములైతే....!”



**భక్తిభావంతో... పుణ్యఫలాన్ని తను పొంది,
తన కుటుంబసభ్యులతో పాటు
భావితరాలకు అందించే
సమున్నతమైన సదవకాశం.....**

**అవును ఇదిసాధ్యం... ఎలానంటారా ...?**

# విశిష్ట శాశ్వత షోడశ సంకల్ప సేవ

❖ షోడశ (16మంది) భూరిదాతల శాశ్వత విశిష్ట నిత్యకైంకర్య సేవా భాగ్యం ❖

షుమారు రెండు తరాలకు ముందు (100 సం॥లకు పైబడి) అతి కుగ్రామమైన కనుమర్లపూడిలొ(ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత పల్నాడు జిల్లా, వినుకొండ పట్టణానికి అతి సమీపమునున్న శావల్యాపురం మండలంలొ) ఒకేఒక బ్రాహ్మణ కుటుంబమైన జగర్లపూడి గోపాలకృష్ణావధానిగారు అపర హనుమాన్ భక్తులు, వేదపండితులు, నిత్య అనుష్ఠానపరులు, ఇలవేల్పు అయిన హనుమత్ ఉపాసకులు, గ్రామాభివృద్ధి కాంక్షించి గ్రామస్తులందరిలో భక్తి శ్రద్ధలు పెంపొందించేందుకు ఊళ్ళో తన ఇంటివద్దనే వీరాంజనేయ స్వామివారి దేవాలయము నిర్మించి స్వామివారి విశేష నిత్య కైంకర్యములతో పాటు, అందరికి చదువు చెప్పటం మరియు పౌరోహిత సేవలందించేవారు. వారితదనంతరము వారి కుమారులలో పెద్దవాడైన జగర్లపూడి కోటేశ్వరశాస్త్రి గారు అధ్యాపక వృత్తితో పాటు తన తండ్రి వలే ఆంజనేయస్వామి వారికి విశేష కైంకర్యములు తన కుటుంబసభ్యులు, మరియు అన్నదమ్ముల సహకారంతో నిర్వహిస్తూ గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతులు గడించారు.



ఇలా నేటివరకు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థుల సహకారంతో పూజలందుకొంటున్న దేవాలయం కాలక్రమేణ పురాతనమై శిథిలావస్థకొచ్చే ప్రమాదాన్ని ముందే ఊహించిన అవధానిగారి మనవడు రామగోపాల్ శర్మ (గోపాలకృష్ణావధాన్ల గారి రెండవ కుమారుడైన మారుతి వరప్రసాద్ గారి కొడుకు) ఆంజనేయ స్వామివారి నూతన దేవాలయ నిర్మాణార్థమై స్వామివారి మరియు తన గురువుల ఆశీర్వాదముతోపాటు తన కుటుంబ మరియు గ్రామస్థుల సహకారంతో నూతన దేవాలయ నిర్మాణం సంకల్పించి జీర్ణోద్ధారణ, శంఖుస్థాపన ఇత్యాది కార్యక్రమములతోపాటు ఆకర్షణీయమైన దేవాలయాన్ని తరతరాలకు చెక్కు చెదర నటువంటి రాతి నిర్మాణ శైలితో నిర్మించదలచి, నిర్మాణ ప్రక్రియలో భాగంగా పునాది  నిర్మాణమును పూర్తిచేసి తదుపరి నిర్మాణప్రక్రియకై ఆర్థిక సహాయాన్ని అందించే ఉద్దేశంలో భాగంగా పై పేర్కొనబడిన సేవా నినాదాన్ని స్వామివారి ప్రేరణతో సహాయార్థియైన రామగోపాల్‌శర్మ భక్త మహాశయులకు విజ్ఞప్తిచేయ సంకల్పంతో ఈ విన్నపం చేయుచున్నారు.

“ తపః పరమ్ కృతయుగే త్రేతాయామ్ జ్ఞానముచ్యతే ।
ద్వాపరే యజ్ఞమేవాహ్ దానమేవ కలియుగే ॥ ”

అనే స్మృతి వాక్యానుగుణంగా కలియుగంలో దాన ప్రక్రియలో భాగమైన అన్న, వస్త్ర, విద్యా, భూదానాలలో కెల్ల అత్యంత విశిష్ఠత ఒనర్చుకున్న దానం – **దేవాలయ జీర్ణోద్ధారణలో** భాగస్వాములవటము.

నేడు కనుమర్లపూడి గ్రామంలో వేంచేసియున్న **భక్త వీరాంజనేయ స్వామివారి** దేవాలయం **జీర్ణోద్ధారణ** గావించి స్వామివారి భవ్య దేవాలయ పునః నిర్మాణమొనర్చుచున్న సందర్భములో రామగోపాలశర్మ అత్యంత వినమ్రతతో భూరిదాన సహాయాన్ని ఆర్జించే ప్రయత్నంలో స్వామివారి ప్రేరణతో ఓ విశేష సేవా నినాదంతో 16 మంది దాతలకు మాత్రమే **"విశిష్ఠ శాశ్వత షోడశ సంకల్పసేవ"** ప్రక్రియద్వారా దానమందించే భూరి దాతల గోత్రనామాలతో శాశ్వత నిత్య కైంకర్య సేవ ఒనర్చేటందులకు ఒక శాశ్వత విధానమును ఏర్పాటుచేయుటద్వారా భూరిదాతలే కాక వారి భావితరాలను కూడా స్వామివారి కైంకర్య సేవలో భాగస్వాములను చేయ సంకల్పించటమైనది. ఆవిధంగా స్వామివారి **శాశ్వత నిత్య కైంకర్య సేవలో** భాగస్వాములై తద్వారా స్వామివారి భవ్య మందిర నిర్మాణ సంకల్పబద్ధుడైన రామగోపాల్ శర్మకు చేయూత అందించవలసినదిగా ప్రార్థన.




REGISTERED TAX EXEMPTION UNDER SECTION 80G

Unique Registration Number:
**AAFTB0903NE20231**


**విరాళములందించుటకు వివరాలకై సంప్రదించండి**
**రామగోపాల్ శర్మ జగర్లపూడి**
ఫౌండర్ / ప్రెసిడెంట్
**భక్త వీరహనుమాన్ చరణసేవ ట్రస్ట్**
రిజిస్టర్డ్ నెం:232/Ble.IV/2023
ఫ్లాట్ నెం.306, స్మృతి బ్లాక్, ఆర్.బి.ఆర్. టవర్స్, ఇందిరానగర్, మియాపూర్, హైదరాబాద్ – 500049
ఫోన్:8919792664, 9390016028, ఈమెయిల్:bvhcsevatrust@gmail.com